తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం, 09 జూన్ 2024 పేజీల్-12

## మంత్రి పొన్నం ప్రభాకరా వసూల్ రాజా

### ఎమ్మెల్ఏ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణ

హుజురాబాద్,జూన్8: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ లారీ యజమానుల నుండి రోజుకు రూ. 50 లక్షల చొప్పున ఇప్పటికి రూ. 100 కోట్లు తీసుకున్నాడు. వే బిల్లులు లేకుండా అధిక లోడుతో బూడిద లారీలు వెళ్తున్నాయని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.రామగుండం ఎన్టీపీసీ నుండి హుజురాబాద్ మీదుగా ఖమ్మంకు ఎలాంటి వే బిల్లులు లేకుండా అధిక లోడుతో రోజుకు 300 బూడిద లారీలు వెళ్తున్నాయి. దీనికోసం రోజుకు రూ. 50 లక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వెళ్తున్నాయి. ఇలా ఇప్పటికే రూ. 100 కోట్లు వెళ్లాయి. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

# నీట్ ఫలితాలపై ఆందోళనలు..

## ఒకే పరీక్ష సెంటర్‌లో ఆరుగురికి సేమ్ మార్కులు

## పేపర్ లీక్ అయిందని ఆరోపిస్తున్న విద్యార్థులు

- అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోంది
- 67 మంది విద్యార్థులు 720 కి 720 మార్కులా?!
- ఇంతమందికి ఫస్ట్ ర్యాంక్ సాధించటంపై అనుమానాలు
- సమగ్ర విచారణ జరపాలన్న కేటీఆర్
- నీట్ పరీక్షలో అవకతవకాలకు ఆస్కారం లేదు
- పలువురు విద్యార్థుల ఫిర్యాదులపై విచారణ
- ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,జూన్8 : దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటైన నీట్ యూజీ ఫలితాలపై అన్ని చోట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. పలుచోట్ల ధర్నాలు కూడా జరుగుతున్నాయి. పేపర్ లీక్ అయిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ పరీక్ష ఫలితాలపై విద్యార్థుల్లో మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే, ఈ పరీక్షకు సంబంధించి వివాదం రావడం ఇదే మొదటిసారి కాదు. ఇంతకు ముందు కూడా చాలాసార్లు వివాదాలు వచ్చాయి. మెడికల్ ఎంట్రన్స్‌కు నిర్వహించిన పరీక్షలు వివాదాలతో ముడిపడి ఉన్నాయి. దాని ప్రవేశ పరీక్షలో పేపర్ లీక్ కేసులు కూడా రెండుసార్లు వెలుగులోకి వచ్చాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించి అనేక అవకతవకలు జరిగాయని, ఈ కారణంగా చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. పేపర్‌లో తప్పులతో పాటు, దాని సంస్థలో కూడా చాలా తప్పులు ఉన్నాయి. ఈసారి రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఇంగ్లీష్ మీడియం

మిగతా 2లో..



## తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

### ఆదిత్యనాథ్ దాస్‌ను తొలగించాలి

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్,జూన్8: తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి నుంచి ఆదిత్యానాథ్ దాస్‌ను తొలగించాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యానాథ్ దాస్ నియామకం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశిస్తున్నాడు.. శిష్యుడు రేవంత్

మిగతా 2లో..



## మేడిగడ్డలో ఐదో రోజు పరిశోధనలు

### పరీక్షల నిమిత్తం శాంపిల్స్ సేకరణ

### పార్వతీ బరాజ్‌ను పరిశీలించిన ఘోష్ బృందం

హైదరాబాద్,జూన్8 : మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌లో సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) నిపుణుల బృందం పరిశోధనలు

మిగతా 2లో..



## పర్యాటక కేంద్రంగా బుద్ధవనం అభివృద్ధి

### బుద్ధవనాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి



నల్గొండ,జూన్8: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనాన్ని మంత్రి జూపల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను

మిగతా 2లో..

## మేడిగడ్డలో ఐదో రోజు

# పరిశోధనలు

మొదటిపేజీ తరువాయి..

శనివారం కూడా కొనసాగాయి. బరాజ్‌లోని లోపాల అధ్యయనానికి ఈ నిపుణుల బృందాన్ని నియమించిన విషయం తెలిసిందే. ఐదు రోజులుగా బరాజ్‌లో పలు రకాలు పరీక్షల నిమిత్తం శాంపిల్స్ సేకరిస్తున్నారు. మరో రెండు, మూడు రోజులపాటు పరిశోధనలు కొనసాగే అవకాశం ఉన్నదని ఇంజినీరింగ్ అధికారులు వెల్లడించారు. కుంగిన 19, 20, 21వ పియర్ల వద్ద భూగర్భంలో ఇసుక నమూనాలను సేకరిస్తున్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశాల మేరకు నిర్మాణ సంస్థ ఎల్‌టీ ఆధ్వర్యంలో బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్ల వద్ద ఏర్పడిన ఖాళీ ప్రదేశాల్లో సిమెంట్, ఇసుక, కెమికల్ మిశ్రమాన్ని గ్రౌటింగ్ యంత్రాలతో పూడ్చుతున్నారు. బరాజ్ దిగువ ప్రాంతంలో నీటి ప్రవాహానికి పియర్ల చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోకుండా భారీ యంత్రాలు, క్రేన్ల సాయంతో షీట్ ఫైల్స్, సీసీ బ్లాక్‌లను తీసి అమర్చుతున్నారు. మరోవైపు పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల పార్వతీ బరాజ్‌ను విచారణ కమిటీ కమిషనర్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ శనివారం పరిశీలించారు. ఆయనతోపాటు బృం దం సభ్యులు బరాజ్‌కు చేరుకొని పైనుంచి కింద భాగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఘోష్ అధికారులతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత బరాజ్ కింది భాగానికి దిగిన ఘోష్.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. గతంలో జరిగిన లోపాలు, ప్రస్తుతం జరుగుతున్న మ-రమ్మతు పనుల నివేదిక సోమవారం వరకు ఇవ్వాలని ఆదేశించారు. బరాజ్ సందర్శనకు ముందు రామగిరి మండలం సుందిళ్లలో ఉన్న లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో జస్టిస్ ఘోష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

## నీట్ ఫలితాలపై ఆందోళనలు..

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థులకు హిందీ మీడియం పేపర్ ఇచ్చారు. దీంతో విద్యార్థులు పెద్దఎత్తున రచ్చ సృష్టించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 2022లో కూడా ఇలాంటి ఉదంతం వెలుగులోకి వచ్చింది. దేశంలోని పలు కేంద్రాల్లో విద్యార్థులకు తప్పుడు పేపర్లు ఇచ్చారు. అప్పట్లో ఈ విషయం చాలా వార్తల్లో నిలిచింది. 2021లో అడిగిన ఫిజిక్స్ ప్రశ్నకు సంబంధించి కూడా వివాదం నెలకొంది. దీంతో విద్యార్థి ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ప్రశ్నలో హిందీ, ఆంగ్ల అనువాదాల మధ్య వ్యత్యాసం ఉంది. నీట్ యూజీ పరీక్షలో ప్రతిసారీ ఏదో తప్పు జరిగితే చాలా మంది విద్యార్థులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో




టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం. గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు. ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలపై 1600 మంది విద్యార్థులు చేసిన ఫిర్యాదులను హై పవర్డ్ నిపుణుల కమిటీ పరిశీ పరిశీలిస్తోందని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్ కుమార్ పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని, పేపర్ లీకైనట్లు మే 6న వచ్చిన వార్తలను ఖండిస్తున్నామని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో 4.30 తర్వాత పరీక్ష ప్రారంభమైన రెండు గంటల అనంతరం సాయంత్రం 4.30 గంటల సమయంలో ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో రాజీపడలేదని అన్నారు. సమస్య కేవలం 1600 మంది విద్యార్థులదని, 4,750 పరీక్షా కేంద్రాల్లో ఆరు కేంద్రాల్లో మాత్రమే సమస్య ఎదురైందని అన్నారు. యుపిఎస్‌సి మాజీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలోని కొత్త కమిటీ కాంపన్సేటరీ మార్క్స్, సమయం కోల్పోయిన విద్యార్థుల సమస్యలను పరిశీలిస్తుందని అన్నారు. కమిటీ సిఫారసు మేరకు ఎన్‌టిఎ తగిన సమయంలో నివేదికను సమర్పిస్తుందని అన్నారు. కౌన్సిలింగ్, అడ్మిషన్ పక్రియ ప్రభావితం కాదని అన్నారు. దేశవ్యాప్తంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, పోలీసులకు సహకరిస్తామని అన్నారు. సమయం నష్టం, సమాధానమిచ్చిన ప్రశ్నల ఆధారంగా గ్రేస్ మార్కుల విధానం ఆధారపడి ఉంటుందని సుభోద్ కుమార్ తెలిపారు. గరిష్టంగా 720, అత్యల్పంగా -20 అని, ఇది అభ్యర్థులపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 1600 మంది విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఫలితాలను పున:పరిశీలించాలని కోరుతూ 2,000 మంది విద్యార్థుల సంతకాలతో ఓ పిటిషన్‌ను దాఖలైన సంగతి తెలిసిందే. హై కటాఫ్ మార్క్స్ ఉన్నాయని, ఎక్కువ మందికి ఫుల్ స్కోర్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. 67మంది విద్యార్థులు 720/720 మార్క్స్ సాధించారని, దీనిపై అనుమానాలు ఉన్నాయని, ఇలా ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురికి మాత్రమే ఫుల్ స్కోర్ వస్తుందని తెలిపారు.

## తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

మొదటిపేజీ తరువాయి..

పాటిస్తున్నాడని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందే తెలంగాణపై చంద్రబాబు పెత్తనం మొదలైందనడానికి ఈ నియామకమే నిదర్శనం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన తెలంగాణకు రుణపడి ఉంటాడా? పదవిని లాగేస్తారన్న భయంతో చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటాడా? నాడు జలయజ్ఞం ప్రాజెక్టుల నుండి నిన్న పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేసి పనులు ఆపిన వ్యవహారంలో ఆదిత్యాదాస్‌ది కీలకపాత్రని అన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తికి తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి ఎందుకు కట్టబెట్టారో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల వ్యతిరేకిగా ముద్రపడ్డ వ్యక్తిని ఏ ప్రయోజనాల కోసం ఈ పదవిలో కూర్చోబెట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా ఒక ప్రభుత్వ అధికారిగా ఆయన పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ ఆంధ్రకు కృష్ణా ప్రాజెక్టుల నుండి నీటిని తరలించడంలో ఆయనది కీలకపాత్ర. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత పదేళ్లుగా ఆయన ఏపీ తరపున కొట్లాడిన వ్యక్తి ఆయన తెలంగాణకు న్యాయం చేస్తాడా? కేఆర్ఎంబీలో తెలంగాణ వాదనను తొక్కిపెట్టి ప్రాజెక్టుల మీద హక్కులు కోల్పోయేలా చేసిన వ్యక్తిని నియమించడం వెనక కాంగ్రెస్ ఆలోచన ఏంటి..? పోతిరెడ్డిపాడు, దుమ్ముగూడెం, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో తెలంగాణ నీటిని తరలించడంలోనూ ఆదిత్యాదాస్‌దే కీలకపాత్ర.. అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రయోజనాల కోసం కృషిచేస్తాడా? తెలంగాణ ప్రాజెక్టులు, జల వనరుల మీద అపారమైన అనుభవం, అవగాహన ఉన్న ఎందరో జల నిపుణులు ఉన్నారు వారిని పక్కనపెట్టి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తిని ఎంచుకోవడం వెనక కారణాలేంటి..? కాంగ్రెస్ పాలనలో పాలమూరు మరోసారి ఎడారి అయ్యేలా ఉంది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# రామోజీ మృతి తెలుగుజాతికే తీరని లోటు

### నివాళి అర్పించిన నటుడు చిరంజీవి

**హైదరాబాద్,జూన్8:** రామోజీరావులో అందరూ గంభీరమైన వ్యక్తిని చూసుంటారని.. తాను మాత్రం చిన్న పిల్లాడిని చూశానని సినీ నటుడు చిరంజీవి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆయన పార్థివదేహానికి నివాళులర్పించిన తర్వాత చిరంజీవి మీడియాతో మాట్లాడారు.

రామోజీరావుకు పెన్నులు అంటే చాలా ఇష్టం. ప్రజారాజ్యం పార్టీ నడుపుతున్న సమయంలో ఆయనకు ఒక పెన్ను బహూకరించా. దాన్ని చూసి మురిసిపోయారు. ఆయన దగ్గరున్న పెన్నుల కలెక్షన్ నాకు చూపించారు. తన ఆలోచనలకు తగినట్లుగా వాటిని వినియోగిస్తూ అక్షర రూపంలో పెట్టేవారు. ఆశయాలను నెరవేర్చుకునేందుకు ఆయన చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. రామోజీరావు మృతి ఆయన కుటుంబానికే కాదు.. తెలుగు జాతికి తీరని లోటు. ఒక మహావ్యక్తిని, శక్తిని కోల్పోయాం' అని చిరంజీవి అన్నారు.



## పర్యాటక కేంద్రంగా బుద్ధవనం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..



ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. నాగార్జున సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇదిలావుంటే ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం పట్ల మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తన జీవితపర్యంతం విలువలు, నిబద్ధత, క్రమశిక్షణ, అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, నైతిక విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని అన్నారు. పత్రికా, సామాజిక రంగాల్లో చేసిన కృషిని, అందించిన సేవలను మంత్రి కొనియాడారు. తెలుగు పత్రిక, టెలివిజన్ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన సృజనాత్మక రూపశిల్పి రామోజీరావు అని, ఆయన లేనీ లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

# చెరుకు రైతులకు అవగాహన సదస్సు

– పిఎసిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 8** ఉమ్మడి మండల కేంద్రంలోని అడ్లూరు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చెరుకు రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. చైర్మన్ సదాశివ రెడ్డి మాట్లాడుతూ రైతులు అనునిత్యం నూతన టెక్నాలజీని తెలుసుకొని తమ వ్యవసాయానికి అనుసంధానం చేసుకొని అధిక దిగుబడులను పొందాలని కోరారు. సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రత్నాకర్ ద్వారా తీసుకు వచ్చినటువంటి తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు తయారు చేసినటువంటి మైక్రో న్యూట్రియన్స్ ఫర్టిలైజర్ గురించి ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఒక కిలో ప్యాకెట్ ని చెరుకు పంటకు మూడు దపాలుగా పిచికారి చేసుకున్నట్లయితే పంట దిగుబడి 20% పెరుగుతుందని అంతే కాకుండా గడల మధ్య దూరం పెరిగి అధిక బరువు తూగుతుందని చక్కర శాతం కూడా పెరుగుతుందని ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఎట మల్లహరి,ఎఇఓ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ భాస్కర్,విడిసి అధ్యక్షులు ఎడ్ల నర్సింలు, సీనియర్ నాయకులు పైడి జనార్ధన్, ఆకుల సిద్ది రాములు, శెకెల్లి బాల్ రాజ్, బొలిపల్లి మహేందర్ రెడ్డి మరియు రైతులు మర్రి పెద్ద సంగారెడ్డి,పయ్యావుల నర్సింలు,మొసర్ల రాజేందర్, తొత్తల గంగాధర్, దుబ్బాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ల మండల కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

● సంఘం అభివృద్ధికి కృషి చేస్తా.. ● మండల అధ్యక్షుడు మండల జయమూర్తి



**జమ్మికుంట,జూన్8( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీ డాక్టర్ల కార్యవర్గ సమావేశం జిల్లా అధికార ప్రతినిధి పైడిపెల్లి భీమన్న ఆధ్వర్యంలో నిర్వహించి మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. శ్రీరామ ఆదర్శ సంక్షేమ సంఘం మండల ఆద్యక్షుడు గా మండల జయమూర్తి ని ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు జయమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం తో మండల అధ్యక్షుడు గా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు..గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని సంఘంలోని సభ్యులకు ఎవరికి సమస్య వచ్చిన పరిష్కారం కోసం, అభివృద్ధి కృషి చేస్తానని జయమూర్తి అన్నారు...ప్రధాన కార్యదర్శి పంజాల తిరుపతి, కోశాధికారిగా కొడం శంకర్, గౌరవ అధ్యక్షుడు సిరికొండ సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు దొంతుల రాజేషం, కొదండరాం, ప్రచార కార్యదర్శిగా అర్జున్, సంయుక్త కార్యదర్శిగా చిరంజీవి, సంయుక్త కార్యదర్శి సురేష్, కమిటీ సభ్యులు ఎడ్ల సమ్మన్న, అధికార ప్రతినిధి సదానందం, గౌరవ సలహదారుడు కొత్త శ్రీనివాస్ ఎన్నికైనట్లు జిల్లా అధికార ప్రతినిధి పైడిపెల్లి భీమన్న ప్రకటించారు...

## మంత్రి పొన్నంపై

# అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

● జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్



**జమ్మికుంట, జూన్8(ప్రజా జ్యోతి):** రామగుండం నుండి బూడిద లారీలు ఖమ్మం వెళ్తుంటే హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో లారీలు ఆపి ఓవర్ లోడుతో నడుస్తున్నాయని, 32టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముడుపులు ముడుతున్నాయని మంత్రిపై అసత్యపు ఆరోపణలు చేడాన్ని బండి మల్లేష్ ఖండించారు. ఈ బూడిద లారీలు, ఇసుక లారీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నడుస్తున్నాయా, గతంలో కూడా నడిచాయా అని ఎమ్మెల్యే ని ప్రశ్నించారు...గత ప్రభుత్వంలో మానేరు వాగు నుండి ఇసుకను ఇష్టానుసారంగా అధిక లోడులతో తీసుకెళ్లారని,అప్పుడు ఈ ప్రాంతంలోని వావిలాల, తనుగుల, గంగ్రపల్లి, శాయంపేట, ధర్మారం, కొత్తపల్లితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని, ఆ సమయంలో కౌశిక్ రెడ్డి ఏమయ్యారు..? అప్పుడు ఎందుకు ఆరోపించలేదు..? ఇప్పుడు ఎందుకు ఆరోపిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బూడిద లారీల యజమాన్యం దగ్గర్నుండి కమిషన్ వసూలు చేయడం కోసమే ఎమ్మెల్యే లారీలు ఆపుతున్నాడనంలో సందేహం లేదన్నారు.ఇంకోసారి మంత్రి పోన్నం ప్రభాకర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు..

# నీట మునిగిన క్రీడా మైదానం

నామమాత్రంగా క్రీడామైదానం ఏర్పాటు చేయడం వల్లే క్రీడామైదానం నీట మునుగుతుంది



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 08 (ప్రజా జ్యోతి):** శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తెలంగాణ క్రీడామైదానం నీటమునిగింది. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం బైరంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా మైదానం నీట మునిగింది. వివరాల్లోకి వెళితే బైరంపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో గ్రామ విద్యార్థుల,యువకుల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాహంలో గ్రామ గ్రామాన క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా మైదానం ఏర్పాటు చేసింది. అయితే క్రీడా మైదానంకు వెళ్లి రహదారి పక్కన వర్షం కురిసినప్పుడు సమీప పొలాల నుండి వచ్చే వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం కల్వర్టు నిర్మాణం లేక అధికారుల నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానంలోకి వర్షపు నీరు చేరి మైదానం నీట మునుగుతుందని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్08:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణానికి చెందిన సలీమ్,అనారోగ్యంతో బాధపడుతున్నాడని గమనించిన పూర్వ స్నేహితులు.పూర్వ విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు.మద్దూరు ఉన్నత పాఠశాలలో1997-98 పదో తరగతి పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడు సలీం,అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేక పోవడంతో బాల్య మిత్రులు కలిసి రూ.21 వేల రూపాయలు శనివారం రోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజయ్య,వెంకట్రాములు,పురుషోత్తమ, లక్ష్మఎన్ నాయక్,చందు,నర్సింగ్ రావు,తదితులున్నారు.

### రామోజీరావుకు బిఆర్ఎస్ నాయకుల ఘననివాళులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 08(ప్రజా జ్యోతి):** ఈనాడు పత్రికాధిపతి,పారిశ్రామికవేత్త రామోజీరావు మరణం తీరని లోటని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.శనివారం మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి నివాస గృహంలో రామోజీ రావు చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు.వారి ఆత్మకు శాంతి కలగాలని,కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారు ఆకాక్షించారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధంపరంజ్యోతి, కౌన్సిలర్ నాగన్న యాదవ్, నందిమల్ల. రమేష్, యువత అధ్యక్షులు సూర్యవంశం. గిరి, నాయకులు స్టార్. రహీమ్, చిట్యాల. రాము, యుగంధర్ రెడ్డి, వజ్రాల. రమేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్షరంతో ఆకట్టుకున్న ఈనాడు అధినేతకు అక్షర నివాళి

కవయిత్రి, రచయిత్రి: కందాళ పద్మావతి

**కామారెడ్డి జిల్లా దోమకొండ , 8 జూన్ ( ప్రజాజ్యోతి ) .**



దినపత్రిక అనగానే
మొదటగా గుర్తొచ్చేది ఈనాడు!
పత్రికా రంగంలో ఒక ప్రభంజనం ఈనాడు!
నాణ్యత – నవ్యత – ప్రామాణికతకు
పెట్టింది పేరు ఈనాడు!

విద్యార్థులకు! ఉద్యోగులకు!
వ్యాపారులకు! వనితలకు!
చిన్నారులకు! సినీ తారలకు!
ఆధ్యాత్మికతకు! రాజకీయాలకు!
కవులకు! కళాకారులకు!
జాతీయ – అంతర్జాతీయ వార్తలకు
అడ్రెస్ ఈనాడు!

అక్షరం అక్షరం ఆకట్టుకుంటూ
అగ్రస్థానంలో నిలిచింది ఈనాడు!
అలాంటి ఈనాడును స్థాపించిన
రామోజీరావుగారు ఈనాడు మనకు లేరు!
ఐనా ఈనాడుతో ప్రతిరోజు
మనల్ని పలకరిస్తూనే ఉంటారు!

రామోజీ ఫిలిం సిటీలో అడుగడుగునా
మనకు కనిపిస్తూనే ఉంటారు!
ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించి
గగనంలో ధృవతారగా నిలిచిన
పద్మభూషణుడు రామూజీరావుగారికి
ఇదే నా అక్షర నివాళి!!

## అదుపుతప్పిన ద్విచక్ర వాహనం

వ్యక్తికి తీవ్ర గాయాలు



**దౌల్తాబాద్ రాయపోల్ జూన్8 ప్రజా జ్యోతి:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు 50 పని నిమిత్తం దౌల్తాబాద్ నుండి తిరుమలాపూర్ వెళు న్న క్రమంలో వెళ్తున్న క్రమంలో మల్లేశం పల్లి స్టేజ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కుడి కన్నుకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే అక్కడి స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను, పైలట్ జనార్ధన్ అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ హాస్పిటల్ గజ్వేల్ కి తరలించారు..

# నేడు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష .. అభ్యర్థులకు నిబంధనలు ఇవ్వే..

- జిల్లాలో36 పరీక్ష కేంద్రాలు.. 18663 మంది అభ్యర్థులు..
- ఉదయం9 నుండే పరీక్ష కేంద్రంలోకి అనుమతి
- హాల్ టిక్కెట్ పై రీసెంట్ పాస్ ఫోటో అతికించాలి
- ఉదయం 10:30 నుండి 1 వరకు పరీక్ష
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**జమ్మికుంట,జూన్8( ప్రజా జ్యోతి):** తెలంగాణలో నేడు నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు టీజీపీఎస్సీ పకడ్బందీ నిబంధనలు చేపట్టింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు గానూ జిల్లా నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 18663 మంది అభ్యర్థుల కోసం 36 పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. 36 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 36 మంది అబ్జర్వర్లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏడుగురు, 208 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు.గతంలో ఎదురైన సంఘటనలు, న్యాయవివాదాలకు కారణమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని.. ఈసారి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటోంది. ..పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్ మీద తప్పనిసరిగా పాస్‌పోర్ట్ సైజు ఫొటోను అతికించాలని కమిషన్ అధికారులు తెలిపారు. అదికూడా 3 నెలలలోపు దిగిన ఫొటో రీసెంట్ ఫొటోగ్రాఫ్ అయి ఉండాలని తెలిపారు. హాల్‌టికెట్ మీద ఫొటో అతికించకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు హాల్‌టికెట్‌లోని నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదివి, తప్పనిసరిగా పాటించాలని కమిషన్ సూచించింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు.

**● అభ్యర్థులు డిక్లరేషన్ ఇవ్వాల్సిందే:**
గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ మీద ఫొటో, పేరు వివరాలు సరిగా లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా విద్యార్థి గతంలో చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్ చేసిన మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలతోపాటు కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. అలా అయితేనే పరీక్షకు అనుమతిస్తారు. అదేవిధంగా హాల్‌టికెట్‌ను ఏ4 సైజులో ప్రింట్ తీసుకోవాలి. దానిపై కేటాయించిన స్థలంలో తాజా పాస్‌పోర్టు ఫొటోను అతికించాల్సి ఉంటుంది. ఫొటో లేని హాల్‌టికెట్లను పరిగణనలోకి తీసుకోరు. వారిని అనుమతించరు.

**● అభ్యర్థులు ఈ నియమాలను పాటించాల్సిందే..**
1.టీఎస్‌పీఎస్సీ 'గ్రూప్-1' ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఒరిజినల్ ఫొటోఐడీ కార్డు తీసుకెళ్లాల్సి ఉంటుంది. 2.పరీక్ష హాల్‌టికెట్‌ను ఏ4 సైజులో ప్రింట్ తీసుకోవాలి. దానిపై కేటాయించిన స్థలంలో తాజా పాస్‌పోర్టు ఫొటోను అతికించాల్సి ఉంటుంది. ఫొటో లేని హాల్‌టికెట్లను పరిగణనలోకి తీసుకోరు. వారిని అనుమతించరు. 3.మహిళలు, పురుషులు ఎటువంటి ఆభరణా ధరించరాదు. అందుకు అనుమతి లేదు. 4.పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, డిజిటల్ వాచీలు, బ్లూటూత్ డివైజ్‌లు, కాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, రైటింగ్ పాడ్, నోట్స్, చార్టులు, ఆభరణాలు, హ్యాండ్ బ్యాగ్‌లు, పర్సులు అనుమతించరు. 5.అభ్యర్థులు ఓఎంఆర్ పత్రంలో ఏమైనా తప్పులు చేస్తే, దానికి బదులుగా మరొకటి ఇవ్వరు. 6.అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకొని పరీక్షకు హాజరుకావాలి. షూ వంటివి ధరించకూడదు. 7.బ్లాక్ లేదా నీలం రంగు పెన్ను మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. జెల్, ఇంకు పెన్ను, పెన్సిళ్లను స్కానర్ గుర్తించదు. 8.ఓఎంఆర్ పత్రంలో వ్యక్తిగత వివరాలు, సమాధానాలను బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో సక్రమంగా బబ్లింగ్ చేయాలి. 9. సరైన వివరాలు బబ్లింగ్ చేయని, పెన్సిల్, ఇంక్ పెన్, జెల్ పెన్ ఉపయోగించిన, డబుల్ బబ్లింగ్ చేసిన, వైట్నర్, చాక్ పౌడర్, బ్లేడు, ఎరేజర్‌తో బబ్లింగ్ చేసే పత్రాలు చెల్లుబాటు కావు. 10.ఎవరైనా అభ్యర్థులు అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి, కమిషన్ నిర్వహించే పరీక్షలు రాయకుండా డిబార్ చేస్తారని అభ్యర్థులు గుర్తుంచుకోవాలి.

## ఆలయ అభివృద్ధికి హనుమాన్ భక్తులు విరాళం అందించడం అభినందనీయం

– పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి – రూ.35,500/- వంట సామగ్రి అందజేత

**కూకట్‌పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం అభివృద్ధికి హనుమాన్ దీక్ష బూనిన స్వాములు తమ వంతు విరాళంగా రూ.35,500/- (ముప్పై ఐదు వేల ఐదు వందలు) లతో వంట సామగ్రి ని అందించడం అభినందనీయమని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పేర్ని ధర్మారావు అన్నారు . గత 41 రోజులుగా హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ భక్త బృందం స్వాములు జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష విరమణ చేశారు. సుమారు 70 మంది హనుమాన్ భక్తులు నిత్యం పూజలు చేసుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసి సహకరించిన సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు స్వాములందరూ కలిసి ఆలయానికి కావలసిన పలు వంట సామాగ్రిని శనివారం ఆలయ కమిటీ, బస్తీ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు ప్రతి ఏడు మాల విరమణ అనంతరం ఆలయానికి కావలసిన సామాగ్రిని ఇతర వస్తువులను అందజేస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరికి శ్రీ సీతారామాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు సిద్ధిస్తూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రాంరెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, సభ్యులు దశరథ్, గురు స్వాములు కృష్ణారెడ్డి, మారుజోడు శంకర్, కుల్ల రాజు, మినుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ చారి, ఎల్లకొండ జయకుమార్ గుప్త, మహేందర్, జగన్ మోహన్ రావ్, అజేయ్, శ్రీకాంత్, హరి, పుష్కన్ రెడ్డి, యాదగిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 08 (ప్రజా జ్యోతి):** గొర్రెల కాపరిగా వెళ్లిన కురువ ఆనంపల్లి మాలప్ప(60) శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంకు పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బందువుల కథనం ప్రకారం: నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల వర్కూర్ గ్రామానికి చెందిన కురువ ఆనంపల్లి మాలప్ప నెలవారి గొర్రెల కాపరిగా మఖ్తల్ మండలానికి చెందిన కురువ కర్ని ఆశప్ప గోర్ల దాదాపు 600కు పైగా ఉండడంతో వాటి కాపాల కొరకై మాలప్ప వెళ్లడం జరిగింది. అయితే మాలప్ప శుక్రవారం రాత్రి కర్ణాటక రాష్ట్రంలోని మాన్వి తాలూకా అలాగానుర గ్రామంలోని పొలాలలో గొర్రెలు నిలుపుకొని ఉండగా ఉరుములు మెరుపులు ఈదురు గాలులు పిడుగులతో కూడిన భారీ వర్షం కురవడంతో గొర్లమంద వద్ద కావలాగా ఉన్న కురువ ఆనంపల్లి మాలప్ప మీద పిడుగు పడడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న కర్ణాటక పోలీసులు మాలప్ప కుటుంబ సభ్యులకు బంధువులకు సమాచారం అందించారు. అయితే అట్టి సంఘటనపై మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.



# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక:** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి చంది బాలమల్లు ఇటివల మరణించడం జరిగింద. శనివారం కొండపాక మండలం భవన నిర్మాణ కార్మికుల కమిటీ సభ్యులు ఆయన కుటుంబాన్ని ఓదార్చి వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కొండపాక మండల కమిటీ అధ్యక్షులు జక్కుల కిషన్, గౌరవ అధ్యక్షులు వాసరి కనకారావు, దేవరాజు, క్యాషియర్ యాద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోకే రామచంద్రం, ప్రచార కార్యదర్శి సింగపాక రాజు, సలహాదారులు నాయిని నర్సింలు, మర్పడగ అధ్యక్షులు కొండూరి అంజయ్య, దుద్దెడ గ్రామ అధ్యక్షులు పిల్లి భూపాల్, జప్తి నాచారం వడ్లకొండ శ్రీనివాస్, సిరసనగండ్ల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత



**జగదేవపూర్, జూన్ 8(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ లో గుర్తించి బాధితునికి అందజేసిన సంఘటన జగదేవపూర్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం. మునిగడప గ్రామానికి చెందిన తలారి సదానందం కొద్ది రోజుల క్రితం తన ఒప్పో సెల్ ఫోను ను మునిగడప లో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జి.రమేష్ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవపూర్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి సెల్ ఫోన్ ను ఏ ఎస్ ఐ వెంకటరమణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ చేతుల మీదుగా ఫోన్ ను అందజేశారు.


# చిత్రహింసలు పెట్టిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

**చిన్నకోడూర్ ,జూన్8(ప్రజాజ్యోతి):** బిజెపి పాలిత మధ్యప్రదేశ్ లో దళితులకు రక్షణ లేకుండా పోతున్నది దళిత సర్పంచ్ ని కొందరు వ్యక్తులు చెట్టుకు కట్టేసి చితక బాదారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ యోరైనా జిల్లాలలోని కౌతర్ కలాస్ పంచాయతీ సర్పంచును వెంటనే పదవి విడిచిపెట్టి ఊరు నుంచి వెళ్లిపోవాలని గత రెండేళ్లుగా కొందరు వేధిస్తున్నారు. దానికి అతడు ఒప్పుకోక లేకపోవడంతో అతడిని చెట్టుకు కట్టేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారని వాపోయారు. చిత్రహింసలు పెట్టిన వాళ్లపై చర్యలు తీసుకోకపోతే దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



# కర్ణాటక రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా వాసి మృతి





**కంగ్టి, జూన్ 8 (ప్రజాజ్యోతి)** కర్ణాటక బీదర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామానికి చెందిన ఖురేసి తోసిఫ్ (19) మృతి చెందాడు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం శనివారం తడ్కల్ గ్రామానికి చెందిన ఖురేషి ఇసూప్ తన కుమారుడు తోసిఫ్, తన అన్న కుమారుడు రేహాన్ తో కలిసి బీదర్ లో గల తన బంధువుల కార్యక్రమానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కర్ణాటకలోని కంద్గుళ్, వడ్గమా ప్రాంతాల్లో అతివేగంగా వస్తున్న బైక్ ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో తోసిఫ్, రేహాన్, ఇసుఫ్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 చికిత్స నిమిత్తం సంత్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఖురేషి తోసిఫ్ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం సంత్పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయలైన ఇసుఫ్ ,రెహన్ తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరు చికిత్స పొందుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఖురిసి తోసిఫ్ మృతి చెందడంతో తడ్కల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రామోజీరావుకు అశ్రునివాళి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మృతి చెందడం బాధాకరమని టి యూ డబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామోజీరావు పత్రికా రంగానికి ఎనలేని సేవలు అందించి విప్లవత్మకమైన మార్పులు తెచ్చారని కొనియాడారు. రామోజీరావు నెలకొల్పిన సంస్థలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాయని తెలిపారు. ఒక సాధారణ వ్యక్తిగా సిద్దిపేట పట్టణంలో ఏజెన్సీ ఏర్పాటు విషయ-ంమై ఆర్టీసీ బస్సులో ప్రయాణ ప్రాంగణానికి చేరుకొని అక్కడి నుంచి సైకిల్ పై గాంధీ చౌక్ వరకు చేరుకొని సీనియర్ పాత్రికేయులు విశ్వనాథం తో ఏజెన్సీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పత్రికా రంగంలో మొట్టమొదటిసారిగా కలర్ ప్రింట్ తో పాటు జిల్లా స్థాయి వార్తల ప్రచురణకు ఆద్యం పోశారని తెలిపారు. సామాన్య ప్రజలకు పత్రిక ఉపయోగపడే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఆనాటి కాలంలో ఆంధ్రా వాణి, అన్నదాత, యువ, విద్య, ఆరోగ్యం, మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి ప్రచురణ చేశారని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... పత్రికా రంగంలో విశ్వసనీయత, విలువలతో కూడిన విషయ పరిజ్ఞానాన్ని అందించారని తెలిపారు. సామాన్య వ్యక్తిగా మొదలుపెట్టిన ఆయన జీవితం ప్రభుత్వాలను శాసించే స్థాయికి ఎదిగిన మహోన్నతుడు రామోజీరావు అని పేర్కొన్నారు. పత్రికా రంగానికి విశేష సేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ తో సత్కరించిందని తెలిపారు. పత్రికా రంగాన్ని నెలకొల్పి వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. రామోజీరావుకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, రాజిరెడ్డి, దుర్గారెడ్డి, రఘు, రమణారావు, యాదవ రెడ్డి, పాండు, జనార్ధన్, ఇంద్రసేనారెడ్డి, మజ్జు, భాస్కర్,, సాజిద్, శ్రీనివాస్, నరేష్, వెంకట్, గిరి, శ్రీనాథ్, రమణారెడ్డి, నగేష్, మహేష్ , మురళీ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కార్యాలయంలో
# ప్రజా సమస్యలపై చర్చ, ఫిర్యాదులు స్వీకరణ



**మల్కాజిగిరి, జూన్ 8, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ శివపురి లోని తన కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు "ప్రజలతో నేరుగా స్థానిక సమస్యలపై చర్చించి, వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేరుగా ప్రజల సమస్యలను అడి గి తెలుసుకున్నారు. వారిసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి,వెంటనే సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయా సమస్యలు పరిష్కారానికి సూచనలు చేశారు. కొత్త పనుల కోసం వినతి పత్రం తీసు కున్నారు. ముఖ్యంగా కరెంట్ తీగల పైన ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు, వీధి దీపాల నిర్వహణ (టైమర్ ఇష్యూస్ ), కొత్త డ్రైనేజీ పైప్ ల ఏర్పాటు, రేషన్ కార్డులు, పెన్షన్ లు,గుర్రపు డెక్క, దోమల నివారణ, నాలాల పూడిక తీత, స్కూల్ జోన్ లలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు తదితర సమస్యలపై స్థానికులు వినతిపత్రం అందచేశారు. వెంటనే కార్పొరేటర్ , సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యలను పరి ష్కరించాలని కోరారు.

# నగరంలో నేషనల్ మార్ట్ ఏడో స్టోర్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** నేషనల్ మార్ట్ 'ఇండియా కా హైపర్ మార్ట్' ఏడో నూతన స్టోర్ మెహిదీపట్నంలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ హాజరై ప్రారంభించారని నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వినియోగదారులకు నాణ్యత, చౌకగా ఉండే బ్రాండ్ ఉత్పత్తులను విక్రయించడం మాత్రమే కాదని, నిజమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తూ సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాలని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుబాటు ధరల్లో వివిధ రకాల ఉత్పత్తులతో ప్రజలకు సేవలందించాలన్న నేషనల్ మార్ట్ అంకితభావానికి అసదుద్దీన్ ఓవైసీ అభినందనలు తెలిపినట్లు వెల్లడించారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ జన్మదిన వేడుక






**మల్కాజిగిరి, జూన్ 8, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ తన జన్మదిన వేడుకలను శనివారం ఆనంద్ బాగ్ రాంచంద్ర ఎన్ క్లేవ్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకతీతంగా పలువు రు నాయకులు ఆయన నివాసానికి తరలి వచ్చి పూలబోకే, శాలువతో ఘనంగా సన్మానించి హ్యాపీ బర్త్ డే రాజేందర్ అన్న అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మదరస్సాలో చదువుతు న్న చిన్నారుల ఆనందో త్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి వారికి తినిపించారు. శారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. పేదల సేవ చేయడంలో తనకు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. అలాగే చిన్నారుల నడుమ తన పుట్టిన రోజు వేడుక జరుపుకోవడం సంతృప్తి నిస్తుందని తెలిపారు. తనను కలిసి శుభాకాం క్షలు అందచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఎంఏ ఖుద్దూస్, గఫూర్, అజయ్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సన్మానించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు



**నందిగామ, జూన్ 08(ప్రజాజ్యోతి):** మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డిని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, పుట్టవాని గూడా గ్రామ మాజీ సర్పంచ్ జగన్ నాయక్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. రాజు నాయక్, మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరి ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి ప్రజలకు సాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జాంగా శేఖర్ యాదవ్. పెద్దిని. రాజు యాదవ్. యెస్. పున్న రికం. జె. రాజు యాదవ్. ఎం. ఆంజనేయులు. పి. రవి నాయక్. జనసేన కె. శంకర్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

### – మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**కూకట్ పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** అతి సామాన్య వ్యక్తిగా జీవితం ప్రారంభించి అనేక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరిన రామోజీరావు మరణం తీరని లోటు అని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. అనంతరం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధలు ఘటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగిన రామోజీరావు తన జీవితాంతం అత్యంత నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో బతికిన వ్యక్తి అని అన్నారు. తలపెట్టిన ఏ పనిలో అయినా సరే అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, నైతిక విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడుఅని తెలిపారు. పత్రిక, సినిమా, టీవీ తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచాయి అని అన్నారు. తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులని, రామోజీరావు కుటుంబానికి, రామోజీ సంస్థల ఉద్యోగులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు .

## పలు అభివృద్ధి పనులపై కూకట్పల్లి జోనల్ కమిషనర్‌ని కలిసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, జూన్08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాద పూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల అభివృద్ధి పనుల పై చర్చించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్,లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది అని , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని,మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ,పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### – భక్తులకు అన్నదానం చేసిన బూనేటి యశోద, వెంకటేష్ గౌడ్ దంపతులు

### – దేవాలయానికి 5 టేబుళ్లను విరాళంగా అందజేసిన మంచిరేవుల అశోక్





**నందిగామ, జూన్ 08(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు అంతిరెడ్డిగుడ గ్రామానికి చెందిన భూనేటి యశోద, వెంకటేష్ గౌడ్ దంపతులు తన తండ్రి కమ్మదనం వాస్తవ్యులు కీర్తిశేషులు గడ్డమీద రామచంద్రయ్య గౌడ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా దేవాలయంలో భక్తుల సహాయార్థం పట్టణంలోని 7వ వార్డుకు చెందిన మంచిరేవుల అశోక్, మరియు చెన్నయ్య కలిసి 5 టేబుళ్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ బూనేటి యశోద వెంకటేష్ గౌడ్ మరియు మంచిరేవుల అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి. ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల తీర్పును శిరసా వహిస్తూ రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువ కావాలి

- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి
- వర్షపు నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల తీర్పును గౌరవించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ విభాగాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ వారిగా అక్కడికి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలిచ్చిన తీర్పును చిరసా వహిస్తూ రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువై ముందుకు సాగాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేద్దామని తెలిపారు. వర్షాకాలం మొదలుకానున్నందున ప్రతి ఒక్కరూ ఆయా డివిజన్ ల పరిధిలోని బస్తీలు, కాలనీలు, అపార్ట్మెంట్ల వద్ద వర్షపునీరు నిలవకుండా ముందస్తుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీకి లభించిందని, అయితే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు జాతీయ పార్టీల వైపు మొగ్గు చూపారని సందర్భంగా కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. ప్రజలకు మరింత చేరువవడం ద్వారా రాబోయే రోజుల్లో మంచి ఫలితాలను సాధించే దిశగా కృషి చేస్తామని కార్పొరేటర్లు డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాసరావు, శ్రీహరి, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శిలు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి

- ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదు
- వెంటనే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి
- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌తో సమావేశమైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ ని, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపైట్కట్క చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ,హైదర్ నగర్, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది అని, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని, సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని అన్నారు. మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదు అనిఅన్నారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ సానుకూలంగా స్పందించారు.

## మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీ గెలుచుకున్న బాషా



**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** ఇటీవల మాస్టర్‌చెఫ్ నిర్వహించిన ప్రత్యేక వంటల ప్రదర్శన కార్యక్రమంలో 'మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీ'ని అనంతపురంకు చెందిన మహబూబ్ విన్ బాషా గెలుచుకున్నట్లు మాస్టర్ చెఫ్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తన తండ్రి కబాబ్ బండిని పెద్దదిగా మార్చాలనే అంకితభావంతో ప్రాంతీయ రుచులను అత్యాధునిక పద్ధతులతో మిళితం చేయడంపై దృష్టి సారించి వంటలో తన వినూత్న విధానంతో ప్రేక్షకులతో పాటు న్యాయనిర్ణేతల హృదయాలను గెలుచుకున్నాడని తెలిపారు. సీజన్ మొత్తంలో టాప్ ఫోర్‌లో ఉన్న జస్వీన్ కౌర్, శ్యామ్ గోపిశెట్టి, రవి ప్రకాష్ చంద్రన్‌లతో సహా ఇతర ప్రతిభావంతులైన హోమ్ కుక్‌ల నుండి బాషా గట్టి పోటీని ఎదుర్కొన్నాడని తెలిపారు. ఈ షోకి కోచ్‌లుగా సెలబ్రిటీ చెఫ్‌లు సంజయ్ తుమ్మా, నికితా ఉమేష్, చలపతి రావు వ్యవహరించారని తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

- క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




**కూకట్‌పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** 47వ జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 శనివారం చివరి రోజు పోటీలకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఫైనాన్స్ కమిషన్ బోర్డు మెంబెర్ సుధీర్ రెడ్డి, రోడ్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, జాతీయ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫైనల్స్ లో విజయం సాధించిన విజేతలకు పసిడి, రజత, కాంస్య పథకాలను అందచేశారు. ఈ సందర్బంగా వారు మాటాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశంలోని 26 రాష్ట్రాలకు సంబంధించిన త్రోబాల్ క్రీడాకారులను వెలికితీసి వారి ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీస్ నారాయణ రెడ్డి, గజ్జి భాస్కర్, ధాన్యం రాజశేఖర్ రెడ్డి, ఎస్పీ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, చిలుక మధు-సూదన్ రెడ్డి జనరల్ సెక్రటరీ కృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉపాధ్యక్షులు కృష్ణ రాజపుత్, చిత్ర షినోయ్, శ్వేతా రెడ్డి, కోశాధికారి జమీల్, కోచ్ లు, జాతీయ రిఫరీ బోర్డు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కురుమ సంఘం సభ్యులు



**షాబాద్ ప్రజా జ్యోతి (08.06.2024)** షాబాద్ మండలం లోని వివిధ పేపర్లలో మన్మర్రి గ్రామ పొట్టిగారి నర్సింలు అవులు నిన్న కరెంట్ షాక్ తగిలి చనిపోయిన విషయాన్ని ప్రచురించడంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసిన కురుమ సంఘం. ఆర్థిక సాయం అందుకున్న పొట్టిగారి నర్సింలు కుటుంబం, కురుమ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో నిన్న కరెంటు షాక్ తో మృతిచెందిన పొట్టిగారి నర్సింలు రెండు ఆవుల విషయం తెలుసుకున్న కురుమ సంఘం సభ్యులు బాధితుడి కుటుంబానికి 60 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు, ఆవుల నుండి వచ్చిన పాలపైనే ఆధారపడి పొట్టిగారి నర్సింలు జీవనం కొనసాగుతోంది అకస్మాత్తుగా ఆవులు చనిపోవడంతో దిక్కు తోచని స్థితిలో పొట్టిగారి నర్సింలు కుటుంబం ఉన్నందున మా వంతు సాయం చేశామని అన్నారు ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని అన్నారు మా సంఘం సభ్యుల్లో ఇంకెవరైనా ఆర్థిక సాయం చేయడానికి ముందుకొస్తే బాధితుడి కుటుంబానికి అందజేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో మల్లారెడ్డిగూడ తాజా మాజీ సర్పంచ్ జంగయ్య,కురుమ సంగం అదేక్షుడు,పాండు, దమర్లపల్లి తాజా మాజీ సర్పంచ్ లింగం,మండల్ ఉపాధ్యక్షుడు, కారు చెన్నయ్య బండ కృష్ణ, నారాయణ, మన్మరి డిప్యూటీ సర్పంచ్ గోపాల్,రిపోటర్ నరేందర్, శ్రీకాంత్ మన్మరి,విష్ణు శంకరయ్య,శ్రీకాంత్, నగేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్‌లో 3059 కేసులు పరిష్కారం

- రూ.15,68,95364 కోట్ల నష్టపరిహారం చెల్లింపు
- రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర




**సంగారెడ్డి : జూన్ 08 (ప్రజా జ్యోతి) :** జాతీయ లోక్ అదాలత్ లో 3059 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి(సీనియర్ సివిల్ జడ్జీ) బి.రమేష్ ఆద్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ల ద్వారా సత్వర న్యాయం, సమన్యాయం అందేలా పోలీసు అధికారులు, న్యాయవాదులు సహాయం చేసేందుకు ఈ అవకాన్ని వినియోగించుకుని ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్ లలో 3059 కేసులు పరిష్కరించడం జరిగిందని, అందులో ఎంవీఓపీ కేసులు 15, సివిల్ కేసులు 8 పరిష్కరించామని, వాటికి రూ.65లక్షల 28వేల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. అదే విధంగా 2832 క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు పరిష్కరించామన్నారు. 7 ఎల్ఏఓపీ కేసులు పరిష్కరించి వాటికి రూ.15,03,67364 కోట్ల నష్టపరిహారం ఇప్పించామన్నారు. అదే విధంగా 48 బ్యాంకు రికవరీ కేసుల ద్వారా రూ.14,66,922 రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఏపీటీఎస్ కేసులు 6, విద్యుత్ చౌర్యం కేసులు 143 పరిష్కరించామన్నారు. ఇవే కాకుండా కుటుంబ తగాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న మూడు జంటలను రాజీ మార్గం ద్వారా కలపడం జరిగిందన్నారు. ఈ లోక్ అదాలత్ లో జడ్జీలు జయంతి, కృష్ణార్జున, సునీత రవీంద్రారెడ్డి, లావణ్య, రాధాకృష్ణ చౌహన్, లక్ష్మణచారి, తేజశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పీపీ నర్సింగ్ రావు, సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత

- ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి



**హైదారాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని గాంధీ భవన్ కార్యాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి హాజరై కార్యాలయం ఆవరణలో వేప మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త ప్రజలు మేల్కొని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి అవకాశమున్న ప్రతిచోట మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ప్రతి వర్షపు నీటి బొట్టుని వలసి పట్టుకునే విధంగా స్థలాన్ని బట్టి తప్పక ఇంకుడు గుంతలు శాస్త్రీయంగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం సైతం పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ కోసం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరం అంతా మా స్వచ్ఛంద ప్రతినిధులచే సుమారు 12 వేల మందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రావి, వేప, మేడి, మర్రి, జువ్వి, సీతాఫల్, ఉసిరి, జామ, దానిమ్మ, నిమ్మ, మామిడి లాంటి మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.కుమార్ రావ్, టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.సుభాష్ చంద్ర, ఎన్జీఓ కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్, ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ చైతన్య రెడ్డి, పవన్, నరేష్, శివా రెడ్డి, సతీష్, సౌజన్య పాల్గొన్నారు.

# రామోజీ రావు లేని లోటు తీరనిది

- తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు రాజ్ నారాయణ ముదిరాజ్



**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** పత్రికా రంగానికి రామోజీ రావు లేని లోటు తీరనిదని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈనాడు దినపత్రిక అధినేత, అక్షర వీరుడు రామోజీరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. తెలుగు జర్నలిజం రంగానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఇటు చలనచిత్ర, పత్రిక, వ్యాపార రంగంలో వేల మంది నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలిచ్చి వారి జీవితాలను ఒక బంగారు బాటగా వేసి ఆదుకుంటున్నారని అన్నారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రామోజీరావు మృతి పట్ల కేటీఆర్ సంతాపం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రామోజీ ఫిల్మ్ సిటీలో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా రంగంలో ఒక లెజెండ్ రామోజీరావు అని అన్నారు రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరనిలోటని అన్నారు రామోజీరావు ఒక నిబద్ధతగల వ్యక్తిత్వం ఉన్న మహానీయుడని మొదటినుండి కష్టపడే గుణం ఒక క్రమశిక్షణ విలువలతో కూడిన వ్యక్తిత్వమని ఈ సందర్భంగా అన్నారు రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీరనిలోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి జగదీశ్వర్ రెడ్డి పువ్వాడ అజయ్ కుమార్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్ బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ మరియు మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

# హామీల అమలుకు ముందడుగు వేసిన కాంగ్రెస్

- ఆరు గ్యారంటీ హామీలలో గృహ లక్ష్మి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి జీరో కరెంట్ బిల్లు అమలు
- ఊరెళ్ళ గ్రామ అధ్యక్షుడు సునుగంటి కుమార్

**చేవెళ్ల జూన్ 08 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తుందని ఊరేళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సునుగంటి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇంటింటికి 200 యూనిట్ల లోపు జీరో కరెంటును అమలు చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అడుగులు వేశారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల గొప్పగా మార్చిన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నాయి అన్నారు. దశలవారీగా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల రూపాయల పథకాలను అమలు చేసుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు ప్రజల పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కరికే శ్రీపాల్, ఎండి యూసుఫ్, ఉబ్బటి బుచ్చయ్య, నందం, రామచందర్, మాణిక్యం పాల్గొన్నారు.



# రామోజీరావు మృతి పట్ల సంతాపం

- అందెల శ్రీరాములు

ఈనాడు, ఈటీవీ, రామోజీ గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు గారి పార్థీవదేహానికి నివాళి అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్. ఫిల్మ్ సిటీలో కార్పొరేట్ ఆఫీసులో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ... కృషి, పట్టుదల, నిరంతరం శ్రమిస్తే సామాన్యుడు కూడా అసామాన్యుడిగా ఎదుగుతారని నిరూపించారని అన్నారు. మీడియాకు, తెలుగు సమాజానికి ఆయన లేని లోటు తీరనిదని అన్నారు శ్రీరాములు. రామోజీ రావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.




## పర్యావరణ వారోత్సవాల పోస్టర్ విడుదల చేసిన చందానగర్ డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ



**శేరిలింగంపల్లి, జూన్08 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల పోస్టర్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ శుక్రవారం సర్కిల్ కార్యాలయం లో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవుల మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఒక్కటే మార్గమని అన్నారు. భూమి వాతావరణాన్ని మెరుగు పరిచే మార్గాలను ప్రోత్సహించాల్సిన అవసరమున్నదని అన్నారు. సమాజములో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని వంశీకృష్ణ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ మాట్లాడుతూ మానవునికి ఈ ప్రకృతికి విడదీయరాని అనుబంధం ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు అవసరమైన తమవంతు కృషి చేస్తూ,సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఉద్దేశం తో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ప్రతినిధులు పి. అశోక్ గౌడ్ ,షేక్ బాజీ,పరమేశ్వర్ తదితరులు పాల్గన్నారు.

## సోషల్ మీడియాలో ఆసక్తి కలిగించేలా క్రికెటర్ల పోస్టులు

**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** భారత క్రికెట్ స్టార్లు జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియా పోస్టులు ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠత పెంచేలా ఓ ప్రైవేట్ సంస్థ త్వరలో తీసుకురానున్న నూతన టీవీసీ ముందస్తు ప్రచారంలో భాగంగా వీరు ఈ పోస్టులు చేసినట్టు తెలుస్తోంది. వీరు చేసిన ఆసక్తికరమైన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లను చూసి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు పలు ఊహాగానాలతో సామాజిక మాధ్యమాలలో తీవ్రమైన చర్చ చేస్తున్నారు. ఈ డైనమిక్ ద్వయం తమ సోషల్ మీడియా ఖాతాలలో చేసిన పోస్ట్ లలో చేసిన కామెంట్లు అందరినీ చర్చలలో మునిగేలా చేశాయి. ఎవరికి వారు తమదైన విశ్లేషణ లు చేసేలా పురికొల్పాయి. బుమ్రా 'నేను టాస్‌కు సిద్ధంగా ఉన్నాను' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, సూర్య కుమార్ యాదవ్ మాత్రం 'సూపర్ ఎక్సైటెడ్ టాస్ కోసం ఎదురు చూస్తున్నాను' అని చెప్పారు. కాగా ఈ పోస్టులు ఇప్పుడు వైరల్ గా మారాయి.




## రామోజీ రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణం పట్ల టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శనివారం సాయంత్రం రామోజీ ఫిలిం సిటీకి వెళ్లిన మధుయాష్కి గౌడ్ .. రామోజీ రావు గారి భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామోజీరావు మరణవార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ప్రపంచంలోని ప్రఖ్యాత యూనివర్సిటీలకు ధీటుగా.. రామోజీ ఫిలిం సిటీని నిర్మించటం ద్వారా భారతదేశం కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని పేర్కొన్నారు. తన జీవితంలో అనేక ఒత్తిడి లను, ఎన్నో ఆటుపోట్లను చూశారని, కానీ ఏనాడూ ఎవరికీ తలొగ్గకుండా లక్ష్యం వైపు ముందుకెళ్లారన్నారు. పత్రికా, మీడియా రంగంతో పాటు సినీ, వ్యాపార రంగాలలో ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు.

## వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

- వికలాంగుల చట్టాలు, నామినేటెడ్ పోస్టులు రిజర్వేషన్స్ అమలులో విఫలమైన కేంద్రం
- సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం
- జులై 14, 15 న జరిగే జిల్లా 3వ మహాసభకు భారీగా తరలిరావాలి
- జిల్లా అధ్యక్షులు బుజంగారెడ్డి





**చేవెళ్ల జూలై 08 (ప్రజా జ్యోతి):** వికలాంగులకు రాజకీయపరంగా ఇవ్వాల్సిన నామినేటెడ్ పోస్టులు వికలాంగుల చట్టాలు రిజర్వేషన్ల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ఎన్ పిఆర్ డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైదన్నారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు కల్పించాల్సిన రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లు గడిచిన అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ఎందుకు ధృవీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉన్న ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 అమలు చేసి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల ప్రత్యేక హెూమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ ప్రకారం అంటీజం, సెరిబ్రల్ పాల్సి, వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. 2016 ఆర్ పిడి నేషనల్ ట్రస్ట్ లకు చీఫ్ కమిషనర్స్ నియమించక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న విధానాన్ని తప్పుపట్టారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వంకు విన్నవించారు. రంగారెడ్డి జిల్లా3వ మహాసభలు షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తునమని ఈ మహాసభలకు అన్ని మండలాల ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ మహాసభలో సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. స్వయం ఉపాధికి నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న సహాయక పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పిఆర్డి చేవెళ్ల డివిజన్ కమిటీ ఎన్నిక ఎన్పిఆర్డీ చేవెళ్ల డివిజన్ నూతన కమిటీ ఎన్నికయింది. కమిటీ అధ్యక్షునిగా బోడ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎర్రవల్లి నాగేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు, కోశాదికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శి నాగార్జున, శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చేకూరు శేఖర్ గౌడ్, నాయకురాలు ఆబ్బే సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

- టూరిజం ప్లాజాలో 1982 బ్యాచ్ వేడుకలు



**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** గవర్నమెంట్ హై స్కూల్ సోమాజిగూడ 1982 ఎస్.ఎస్.సీ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు 1982 గవర్నమెంట్ సోమాజిగూడ హై స్కూల్ బ్యాచ్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు శనివారం బషీర్ బాగ్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 42 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత తాము కలుసుకుని జూన్ 9వ తేదీన బేగంపేట టూరిజం ప్లాజాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10.30 నుండి రాత్రి 5 గంటల వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌దాస్ అజ్మీరా, బాషా, కిషన్, రాధా కృష్ణ, గోపాల్, దయానంద్, సత్య నారాయణ గౌడ్, స్వామి నాథం, వినోద్, శకుంతల, రేవతి, స్వప్న, భాగ్య, ముత్యం, పద్మశ్రీ, పద్మావతి పాల్గొన్నారు.

# నేడు గ్రూప్  ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలు - పరీక్ష రాయనున్న 9672 మంది అభ్యర్థులు

- నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోని నో ఎంట్రీ - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



**సంగారెడ్డి : ప్రజా జ్యోతి ప్రతినిధి** నేటి నుంచి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 16 సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షలను జిల్లాలో మొత్తం 9672 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారు. ఉదయం 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయనున్నారు. 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించమని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థులు పరీక్షలు రాజేందుకు జిల్లాలో 16 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రుద్రారంలోని గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (గీతం కాలేజీలో 2 సెంటర్లు, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్-2 సెంటర్లు, సంగారెడ్డిలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీ జూనియర్ కాలేజ్ లో1, శాంతి నగర్ సెయింట్ ఆంథోనీ హై స్కూల్ -1, శివ్వంపేట పాలిటెక్నిక్ కాలేజ్-1, సంగారెడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (టీఎన్జీవో భవన్ )-1, తార కాలేజ్ -1, కరుణ స్కూల్ -1, ఎస్.వీ జూనియర్ కాలేజ్ -1, జేఎన్.టీయూ ఇంజనీరింగ్ కాలేజ్-2, కృష్ణారెడ్డిపేట్ ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్ -1, హత్నూర రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్-1, చింతల్ చెర్వు, కారామెల్ స్కూల్ -1 ఏర్పాటు చేశారు.

**అభ్యర్థుల వద్ద ఉండాల్సిన పత్రాలు..**

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుంది. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని తీసుకురావాలి. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపరు, ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుది, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచకూడదని, బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసి ఉంటుంది. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారు

# తంగడపల్లిలో ఉచిత వైద్య శిబిరం





**చేవెళ్ల జూన్ 08(ప్రజా జ్యోతి):** గ్రామాలలో పేదవారికి ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. శనివారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మడికట్టు రాజేందర్ ఆధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్, గుండె సంబంధిత, వివిధ రకాల టెస్టులు చేసి ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్యయ్య గౌడ్  మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ... గ్రామాలలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామాలలో ప్రజల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జ్ నీరజ డాక్టర్లు టెక్నీషియన్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హస్తినకు బయలుదేరిన నాగారం మున్సిపాలిటీ చైర్మన్, బిజెపి నేతలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాజ్యోతి జూన్ 08:** ముచ్చటగా మూడోసారి ప్రపంచ నేత నరేంద్ర మోడీ మూడవసారి పట్టాభిషేకానికి,ఈటల రాజేందర్ ప్రమాణస్వీకారాని తిలకించడానికి నాగారం నుండి ఢిల్లీ వెళ్లిన నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, నాగారం మున్సిపాలిటీ బి జె పి నాయకులు, పట్టాభిషేకాన్ని తిలకించడానికి ఢిల్లీకి బయలుదేరడం జరిగింది



# మీడియా విలువలను పతాక స్థాయిలో నిలబెట్టింది రామోజీ రావు

- సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి
- ప్రజల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి రామోజీ రావు
- టియుడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డి ఖాజాపాషా (కెపి )
- ఈనాడు దినపత్రికతో మీడియాకు గౌరవం
- ఈనాడు సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, బాల రాజేష్
- షాద్‌నగర్ చౌరస్తాలో రామోజీరావుకు జర్నలిస్టుల శ్రద్ధాంజలి





**నందిగామ, జూన్ 08(ప్రజాజ్యోతి):** మీడియా విలువలను పతాక స్థాయిలో నిలబెట్టిన ఘనత ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో కీర్తిశేషులు రామోజీరావు చిత్రపటానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డి ఖాజపాషా (కేపీ), స్థానిక జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్ బాల రాజేష్ ఎండి అప్సర్, శ్రావణ్ గౌడ్ వివిధ దినపత్రికల సర్కులేషన్ ఇన్చార్జిలు శివ, ఈనాడు పాఠకులు నందిగామ మల్లేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక విలువలు గల జర్నలిజాన్ని సమాజానికి పరిచయం చేసి ఎంతో నిబంధనలతో రామోజీరావు పనిచేశారని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా సమాజంలో ఆయన చేసిన అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని మోహన్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ.. రామోజీరావు మరణ వార్తను జీర్ణించుకోలేక పోతున్నామని రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటు అన్నారు.మీడియా రంగంతో పాటు సినిమా రంగంలో ఎంతో వైవిధ్యంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. మయూరి మౌన పోరాటం అనేక సామాజిక స్పృహ చిత్రాలతో పాటు ఆనాటి రాజకీయాల్లో రౌడీయిజంపై ప్రతిఘటన సినిమా నేటి యువతరానికి నచ్చేలా చిత్రం నువ్వే కావాలి ఇలాంటి సినిమాలు నిర్మించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మృతి మీడియా రంగానికి అతి పెద్ద లోటని అన్నారు అదేవిధంగా ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించిన రామోజీ ఫిలిం సిటీ తెలుగువారికి గర్వకారణం అని అన్నారు. సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, బాల రాజేశ్ మాట్లాడుతూ.. సమాజహితం కోసమే అనునిత్యం రామోజీరావు కష్టపడ్డారనీ తెలుగుజాతి కోసం అహర్నిశలు పనిచేశారనీ రామోజీరావు వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ అన్నారు. రామోజీరావు కారణ జన్ములు.. యుగపురుషుడు. చిత్రపరిశ్రమకు రామోజీరావు ఎనలేని సేవలు చేశారని రామోజీరావు నిర్మించిన వ్యవస్థలు శాశ్వతం అన్నారు. తెలుగుజాతిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేశారు.. రాష్ట్రాభివృద్ధికి ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకెళ్తాం అన్నారు. ఈనాడు ద్వారా ప్రజల్ని చైతన్యవంతుల్ని, విజ్ఞానవంతుల్ని చేశారని వారి వల్లనే జర్నలిస్టులకు గొప్ప గౌరవం లభించిందని రంగనాథ్ పేర్కొన్నారు. ఏ పనిలోనూ రామోజీ రావు రాజీపడేవారు కాదనీ రామోజీరావు మొదట్నుంచీ ప్రజల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి అన్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని రామోజీ కుటుంబ సభ్యులు, ఉద్యోగులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము' అన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య

- ప్రధానోపాధ్యాయులు ఏవిఆర్ శాస్త్రి
- ప్రభుత్వ బడుల ప్రత్యేకతలపై విస్తృత అవగాహన



**యాచారం, జూన్ 8 (ప్రజాజ్యోతి):** బడిబాటపై గ్రామాల్లో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ బడిబాటను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నందివనపర్తి, సింగారం, బొల్లిగుట్టతండా, ఏనేకిందితండాల్లో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ బడుల ప్రత్యేకతలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు ఏవీఆర్ శాస్త్రి మాట్లాడుతూ.. బడికి దూరంగా ఉన్న బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా సహపాఠ్య కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు ప్రత్యేకత తర్ఫీదు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణతతో ఉన్నత ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు స్వప్న, ఉపాధ్యాయులు పద్మశ్రీ, పద్మలత, వెంకట్ రెడ్డి, కిషన్, భోజయ్య, అజయ్ రాథోడ్, ఇతర ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.